# రైల్వే స్టేషన్ల అభివృద్ధికి నిధులు

- ఖమ్మం, కొత్తగూడెం, మధిర రైల్వే స్టేషన్లకు రూ.25 కోట్లు చొప్పున మంజూరు
- ఎంపీ నామ నాగేశ్వరరావు వెల్లడి

2వ పేజీలో..



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 06, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వం బలోపేతం చేయాలి

- డాక్టర్ రవీంద్రనాథ్
- కార్యదక్షుడు బోడేపూడి: నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్







తెలంగాణ రాష్ట్రంలో వున్న ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించి ప్రజలు నమ్మేవిధంగా తీర్చిదిద్దాలని ప్రముఖ డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ కోరారు. సీపీఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నెల నెలా మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం మంచికంటి హాల్ లో తెలంగాణ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ మాట్లాడారు. భారతదేశంలో ఆరోగ్యం రంగంపై నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయింది అని విమర్శించారు. ప్రతి సంవత్సరం దేశ ప్రజలు ఆరోగ్యం కోసం తగిన నిధులు మంజూరు చేయడం లేదు అని విమర్శించారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో ప్రథమ ప్రాధాన్యత ఆరోగ్య రంగాన్ని ఎంపిక చేస్తారని, కానీ భారతదేశంలో ప్రజల ఆరోగ్యంపై శీతకన్ను వేస్తున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా నిమ్స్ వంటి ఆసుపత్రలను జిల్లాకు ఒకటి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని చికిత్స సౌకర్యాలు కల్పిస్తే ప్రజలపై ఆర్థిక భారాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలని కోరారు. సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మిగతా 2లో..

## ఖమ్మం గ్రానైట్ పరిశ్రమలకు రూ.22 కోట్ల బకాయిలు విడుదల

- సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్, పువ్వాడకు కృతజ్ఞతలు
- పరిశ్రమను ఆదుకున్నందుకు ధన్యవాదాలు : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం బ్యూరో, ఆగస్ట్5, కెరటం న్యూస్

ఖమ్మం గ్రానైట్ పరిశ్రమలకు ప్రభుత్వం బకాయి ఉన్న పలు సబ్సిడీలను శనివారం విడుదల చేసింది. ఇండస్ట్రీస్ ఇన్సెంటివ్, పవర్ సబ్సిడీ, పావలావడ్డీ బకాయిలు కలిపి.. ప్రభుత్వం రూ. 22 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రాన్కెట్ పరిశ్రమకు ప్రభుత్వం నుంచి 2014 నుంచి పలు రకాల రాయితీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విడుదల చేసి పరిశ్రమను ఆదుకోవాలని ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో పలుమార్లు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ లకు విజ్ఞప్తులు అందించారు. ఈ మిగతా 2లో..



## సుప్రీం తీర్పు అవినీతి ప్రభుత్వానికి చెంప పెట్టు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఆల్ ఇండియా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై సూరత్ కోర్టు విధించిన తీర్పుపై సుప్రీం కోర్టు స్టే విధించిడం బిజెపి ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని అశాంతి ద్వేషం పై ప్రేమ శాంతి గెలిచిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి,బాణాసంచా కాల్చినారు. అనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ హత్ సే హత్ జోడో యాత్ర తో కాంగ్రెస్ కు రాహుల్ గాంధీ కి పెరుగుతున్న ఆదరణ చూడలేక బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితంగా అసత్య ఆరోపణలు చేసి తప్పుడు కేస్ లను నమోదు చేయించి రాహుల్ గాంధీ దెబ్బ తీయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని మిగతా 2లో..

# ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వం బలోపేతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు వేగుచుక్క లాగా బోడేపూడి వెంకటేశ్వరరావు బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించారు అని కొనియాడారు. అసెంబ్లీలో రాష్ట్ర సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశారు అని గుర్తు చేశారు. ప్రధానంగా రైతు సమస్యలపై నిరంతరం ఆందోళనలు బోడేపూడి వెంకటేశ్వరరావు చేశారు అని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ధైర్యంగా నాయకత్వం వహించారు అని తెలిపారు. జీవితం అంతా ప్రజలకు సేవ చేశారని, ఆయన స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు భవిష్యత్ లో నిర్వహణ చేస్తామని చెప్పారు. అనంతరం 500 మంది పేషెంట్లకు టెస్టు లు నిర్వహించి మందులు




అందజేశారు. ప్రముఖ డాక్టర్లు యాలముడి మనోజ్ , సి భారవి, రావిళ్ళ రంజిత్, కొల్లి అనుదీప్, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు , జి రాజేష్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, భారతి,బొగ్గవీటి సరళ, యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, వై శ్రీనివాసరావు , మాదినేని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం గ్రానైట్ పరిశ్రమలకు రూ.22 కోట్ల బకాయిలు విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

ఏడాది జనవరి 18 న ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభ సందర్భంగా కూడా అసోసియేషన్ ప్రతినిధులను ఎంపీ రవిచంద్ర దగ్గరుండీ మంత్రి హరీష్ రావు ను కలిపించి.. సమస్య తీవ్రతను తెలియజేశారు. ఆనాడు హరీష్ రావు స్వయంగా బకాయిల విడుదలకు హామీ ఇచ్చారు. ఆ మేరకు బకాయిల మొత్తంలో రూ. 22 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది.

**రుణపడి ఉంటాం: ఎంపీ వద్దిరాజు**

గ్రానైట్ పరిశ్రమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పలు రాయితీ బకాయిలు మంజూరైన నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం గ్రానైట్ కుటుంబ సభ్యులందరూ సీఎం కేసీఆర్ గారికి రుణపడి ఉంటారని అన్నారు. తెలంగాణలో అతి ముఖ్యమైన గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలని కోరిన నేపథ్యంలో.. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్‌లు కూడా పరిశ్రమను ఆదుకోవడంలో అండగా నిలిచారని.. వారితో పాటు సహకరించిన జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలకు రవిచంద్ర ధన్యవాదాలు తెలిపారు.






## స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగష్టు 5, కెరటం న్యూస్:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం స్నేహితుల దినోత్సవం సంబురంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు తమ మిత్రుల ముంజేతికి ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి తమ ఆత్మీయతను పంచుకున్నారు. తమ మిత్రులకు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. మిత్రులంతా తమ చేతికి కట్టిన ఫ్రెండ్షిప్ బ్యాండ్లతో నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ చిన్నతనంలో ఏర్పడిన స్నేహభావం కలకాలం నిలిచి ఉంటుందని తెలిపారు. స్నేహ మాధుర్యం విశిష్టతను తెలియజేసేందుకే తమ పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. విద్యార్థుల మధ్య సహకారం, సమిష్టి భావం పెంపొందడానికి స్నేహ భావం దోహదపడుతుందని తెలిపా రు. ప్రతి ఒక్కరూ స్నేహబంధాన్ని చిరకాలం కొనసాగించాలని కృష్ణ చైతన్య కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సుప్రీం తీర్పు అవినీతి ప్రభుత్వానికి చెంప పెట్టు



(మొదటి పేజీ తరువాయి..)

ఆరోపించారు. బిజెపి పన్నిన పన్నాగలకు సుప్రీం తీర్పుతో బీజేపి బుద్ధి చెప్పిందని అన్నారు. చేడు పై మంచి ఎప్పుడు గెలుస్తుందని మరోసారి నిరూపితం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయల వీరభద్రం, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర ఓబీసీ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మహిళా కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ అమర్జ హన్ బేగ్, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రఫీదా బేగం, నాయకులు చోటాబాబా, మిక్కిలినేని నరేందర్, పల్లెబోయిన భారతి చంద్రం, కొప్పెర ఉపేందర్, వైరా నియోజకవర్గ ఎల్ డీ ఎం కో ఆర్డినేటర్ మద్దినేని రమేష్,మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు,నగర మైనారిటీ, ఎస్టీ సేవాదళ్, ఓబీసీ, ఐఎన్ టీ యూసీ అధ్యక్షులు అబ్బాస్ భాయ్,దేవత శంకర్ నాయక్, గౌస్, బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, తవిడబోయిన రవి, గజ్జి సూర్యనారాయణ, కల్వకుంట్ల గోపాల్, తూములూరి లక్ష్మీనరసింహారావు, కొంటెముక్కల నాగేశ్వరావు, భూక్యా బాలాజి, సాదే శంకర్, పల్లా లింగయ్య, కిలారి అనిల్ కుమార్, బీరెడ్డి రమేష్, బచ్చలకూరి నాగరాజు, జెరరిపోతుల అంజనీ కుమార్, యడవల్లి నాగరాజు, ఏలూరి రజని, కొత్తపల్లి పుష్ప, ప్రభావతి రెడ్డి, రేణుక, సంధ్య వాసవి, వాసిమ్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ల అభివృద్ధికి నిధులు

**ఖమ్మం బ్యూరో, ఆగస్ట్ 05, కెరటం న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధికి, కనీస సదుపాయాల కల్పనకు సత్వరమే నిధులు విడుదల చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు పలు విడతలుగా రాసిన లేఖకు స్పందనగా ,రైల్వే శాఖ నిధులు విడుదల చేసిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం, మధిర, కొత్తగూడెం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి ఈ నిధులు విడుదలయ్యాయని చెప్పారు. ఒక్కో రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.25 కోట్లు చొప్పున నిధులు కేటా యించారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని మిగతా రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కూడా ఒక్కో దానికి రూ.10 కోట్లు చొప్పున మంజూరుకు రైల్వే మంత్రి హామీ ఇచ్చారని నామ పేర్కొన్నారు.రైల్వే జెడ్ ఆర్యూసీసీ సభ్యునిగా రెండో సారి భాద్యత లు తీసుకోగానే పలు విడతలుగా రైల్వే మంత్రితో భేటీ అయి, సమ స్యలు నివేదించి, లేఖలు అందించానని చెప్పారు. కోర గానే ఖమ్మం జిల్లాలోని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నామ నాగేశ్వరరావు చెప్పారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో

# రేపు ఛలో అసెంబ్లీ

- విద్యారంగంపై అసెంబ్లీలో చర్చించాలి
- నూతన విద్యావిధానం 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీ తీర్మానం చేయాలి: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగం గురించి చర్చించి సమస్యలు పరిష్కారం చేయాలని, నూతన విద్యావిధానం 2020 ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీ లో తీర్మానం చేయాలని కోరుతూ రేపు ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత మూడేళ్ళుగా 5,177 కోట్లు పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు పెండింగ్ రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయలేదని, గురుకులాలు, కెజిబివిలు, మోడల్ స్కూల్స్‌లో సమస్యలు అలాగే ఉన్నాయని వాటిని పరిష్కారం చేయలేదని మెస్ బిల్లులు విడుదల చేయలేదని, యూనివ ర్శిటీలలో ఫీజులు పెంచి ఉన్నత విద్యకు దూరం చేస్తుందని ,ప్రైవేట్ విద్యాసంస్థలలో భారీగా పెంచిన ఫీజులు,విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, తగ్గిన నిధులు కేటాయింపు, గురుకులాలకు సోంత భవనాలు నిర్మాణం చేయాలని,కోఠి ఉమెన్స్ యూనివర్శీటీకి నిధులు ఇవ్వాలని,ఈ అంశాలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్రంలో బిజెపి తెస్తున్న నూతన విద్యావిధానం కూడా అమలు చేయలేమని తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

## కొత్త వెంకన్న కుటుంబానికి అండగా వాసవీ క్లబ్

- ఇంటి నిర్మాణానికి రూ.పది వేల ఆర్థిక సాయం

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఇటీవల కురిసిన అకాల వర్షానికి ఆర్యవైశ్య సామాజిక వర్గం లో బీదవాడైనటువంటి కొరివి మండలం నేరేడ గ్రామానికి చెందిన కొత్త వెంకన్న ఇల్లు మొత్తము కూలిపోయినది. వారికి చాలా ఇబ్బందిగా ఉండడం వలన వాసవి క్లబ్ కపుల్స్ ఈగ శ్రీనివాస్ అధ్యక్షతన ముఖ్యఅతిథి ఐఈసీ ఆఫీసర్ గోల్డెన్ స్టార్ మాలే యోగేశ్వరరావు చేతుల మీదుగా పదివేల రూపాయలు వారి ఇంటి నిర్మాణం కొరకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ ఇమ్మడి కృష్ణమూర్తి సెక్రెటరీ జంగాల సదాశివుడు ట్రెజరర్ మాలే నవీన్ సభ్యులు ఇమ్మడి జగదీశ్వర్ గారు. బొడ్ల శ్రీనివాస్ నల్ల వేణుగోపాల్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## ఇజ్రాయెల్‌కు బయలుదేరిన తెలంగాణ

# వ్యవసాయ ప్రతినిధి బృందం



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

నేడు హైదరాబాద్ అంతర్జాతీయ విమానశ్రయం నుండి తెలంగాణ రాష్ట్ర ఉద్యాన వన శాఖా సంచాలకులు యం హనుముంతరావు రాష్ట్ర వ్యవసాయ శాఖా ప్రత్యేక సంచాలకులు హనుమంత జండగే వ్యవసాయ విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ నీరజ గార్లతో కూడిన 19 మంది వ్యవసాయ అధికారులు 9మంది జిల్లా రైతుబంధుసమితి కో ఆర్డినేటరల బృందం బయలుదేరి వెళ్లింది వారం రోజుల పర్యటనలో ఇజ్రాయెల్ దేశంలోని నూతన సాంకేతిక మరియు సేంద్రియ వ్యవసాయ పద్దతులను అధ్యయనం చేసి మన రాష్ట్ర వ్యవసాయ రంగానికి అన్వయింప చేసేందుకు గాను ఈ బృందాన్ని ముఖ్యమంత్రి పంపించడం జరిగిందని ఖమ్మం జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు తెలిపారు.





## 'కథలు చెప్పడం' పోటీలో

# న్యూవిజన్‌కు బహుమతులు

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయుటకు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కథ చెపుతా ఊ కొడతార పోటీలో నగరంలోని న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ, తృతీయా స్థానాలు కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ యండి. అబాద్ అలీ తెలిపారు. టి.టి.డి. ఖమ్మం వారి ఆధ్వర్యంలో స్థానిక మామిళ్ళగూడెంలో నిర్వహించిన ఈ పోటీలలో సీనియర్స్ విభాగం నుండి శ్యామశృతి (10 వ తరగతి) ద్వితీయా స్థానాన్ని, కార్తీక (10 వ తరగతి) తృతీయా స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ద్వితీయా బహుమతిగా రూ. 750 పారితోషకం, ప్రశంసాపత్రం, తృతీయా బహుమతి గా రూ.500 పారితోషకం మరియు ప్రశంసాపత్రం అందుకున్నారని తెలిపారు. ఈ విద్యార్థులను అభినందించిన వారిలో న్యూవిజన్ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్. కార్తీక్, పాఠశాల ప్రిన్సిపాల్, యం.డి. అబాద్ అలీ, తెలుగు ఉపాధ్యాయులు పద్మ, రమేశ్, దుర్గాకుమారి, శ్రీమతి. నాగమోహిని, శ్రీమతి పుష్ప లు ఉన్నారు.

## పల్లా హాసిని పుట్టినరోజు సందర్భంగా

# ఇద్దరు నిరుపేదల వైద్యానికి సాయం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఓ చిన్నారి పుట్టిన రోజు ఇద్దరు నిరుపేదల వైద్యం ఖర్చులకు సహాయ పడింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం నగరం చర్చి కాంపౌండ్ కు చెందిన పల్లా కిరణ్ కుమార్ ముద్దుల కూతురు పల్లా హాసిని పుట్టిన రోజు సందర్భంగా కొంత డబ్బును పేదలకు పంచాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఖమ్మం నగరంలో తీవ్రమైన అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఇద్దరు నిరుపేద మహిళలకు వైద్యం మరియు మందుల నిమిత్తము ఆర్థిక సహాయాన్ని చిన్నారి తండ్రి పల్లా కిరణ్ అందజేశారు. కాగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ప్రముఖ సమాజ సేవకుడుగా పల్లా కిరణ్ కుమార్ పలుమార్లు ఇలా దానం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కిరణ్ కుమార్ తన కుమార్తె పల్లా హాసిని పుట్టినరోజు సందర్భంగా తమ వంతుగా సహాయం చేయాలని ఉద్దేశంతో దంసలాపురం , న్యూ కాలనీ ప్రాంతానికి చెందిన ఆర్ వెంకటలక్ష్మి తండ్రి శకుంతల ఇటీవలే ఫైర్ యాక్సిడెంట్ అయ్యి ఒళ్లంతా కాలిపోయి ఎడమ చేయు తీసివేయడం జరిగిందని, అలాగే ముస్తఫానగర్ స్థానిక 22 డివిజన్లో నివాసం ఉంటున్న ఎస్.కర్ణ తండ్రి పుల్లారావు తీవ్రమైన అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి రాగానే వెంటనే స్పందించి ఆ ఇద్దరు నిరుపేద మహిళలకు వైద్యం మరియు మందుల నిమిత్తము ఆర్థిక సహాయం అందించారు . ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వదించారు.



# రాజకీయ విలువలు, నిబద్ధతకు ప్రజాసేవకు మరోపేరు బోడేపూడి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

రాజకీయ విలువలు నిబద్ధతకు ప్రజా సేవకు మరోపేరు బోడేపూడి వెంకటేశ్వరరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం గండగలపాడు గ్రామం లో అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు 26 వర్ధంతి బోడేపూడి స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా బోడేపూడి చిత్రపటానికి ఇమ్మడి వీరభద్రం పూలమాలలు వేసి నివాళులర్పించారు, సిపిఎం జెండా ను సిపిఎం సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు, మల్లెంపాటి వీరభద్రం మాట్లాడుతూ పేదరికం లో పుట్టి పాలేరు గా జీవితం ప్రారంభించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రభావం తో కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులయు కోరియార్ గా పనిచేశారు అని అన్నారు, ఖమ్మం జిల్లా సిపిఎం కార్యదర్శి గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు పక్ష నేత గా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా అనేక బాధ్యతలు సమర్ధవంతంగా పనిచేసే రాజకీయ విలువలు నిబద్ధతకు ప్రజాసేవకు బోడేపూడి మరో పేరుగా నిలిచారని వ్యవసాయ కూలీల రైతులు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జీవిత కాలం పనిచేసిన మహోన్నత వ్యక్తి బోడేపూడి అని రాజకీయాలకతీతంగా ఇతర వర్గాల పార్టీల ఆదరభిమానాలు పొందిన ప్రజల మనిషి బోడేపూడి అన్నారు దేశం లో మతోన్మాద కార్పొరేట్ శక్తుల రాజకీయాల అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి అని ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ పౌరులు కర్తవ్యం కావాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెంపాటి రామారావు, సీనియర్ నాయకులు దేవబక్తిని నరిసింహరావు , కిన్నెర మోతి గోద్ల లక్ష్మయ్య, పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య, మల్లెంపాటి ప్రసాద్,చిత్తారు మురళి, సామినేని గోవిందరావు, మహేష్, జ్యోతి, శకుంతల, విజయలక్ష్మి, తిరుపతిరావు పాల్గొన్నారు.



# రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్న మోడీ

## ■ అమరజీవి దొండపాటి వెంకయ్య వర్ధంతి సభలో భాగం హేమంతరావు

కొణిజర్ల, కెరటం న్యూస్

దేశంలో అరాచక పాలన పెరిగి రాజ్యాంగ విలువలను తూట్లు పొడుస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సమాయత్తం కావాలని తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు శనివారం కొణిజర్ల లో స్వర్ణ రమేష్ అధ్యక్షతన జరిగిన సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ దొండపాటి వెంకయ్య 47 వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో పరిపాలించే ప్రభుత్వ పాలకులు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను గాలిలో వదిలేసి ప్రచారమే ప్రాణపాయంగా పథకాలను ప్రకటించి ప్రజలను మరోసారి మోసం చేసే విధానాలను కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు కార్మికులు కర్షకులు విద్యార్థులు యువకులు మహిళలు ఎవరికి మేలు జరిగే విధానాలను ఈ ప్రభుత్వాలు తీసుకురాక పోక కార్పొరేట్ శక్తులకి కొమ్ము కాస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరుస్తూ దేశ సంపదను ధ్వంసం చేస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు ఖమ్మం పాత తాలూకాలో సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రత్యేకమైన పాత్ర నిర్వహించి పేద ప్రజలకు పంచరాయి వ్యవసాయ భూములు పక్క ఇళ్ల స్థలాలు గ్రామాలకు రహదారులు ప్రజలు కరువు కాటకాల్లో నిలబడి ఆదుకొని నమ్మకాన్ని ధైర్యాన్ని కలిపించి నేటి తరాలకు ఆదర్శంగా సేవలందించిన ఘనత కామ్రేడ్ దొండపాటి వెంకయ్య తన సహచరు లకే దక్కిందని వారు పేర్కొన్నారుఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు దొండపాటి రమేష్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు లింగగూడెం సర్పంచ్ దొండపాటి లక్ష్మి దొండపాటి కిషన్ రావ్ కిషన్ రావు తోటపల్లి సీతారాములు పండు సోమయ్య మునిగ కోటేశ్వరరావు కంప సాటి వెంకన్న సిపిఎం నాయకులు కొప్పుల కృష్ణయ్య ఏఐటియుసి జిల్లా నాయకులు గుడ్డు గొర్ల శ్రీను ఎస్.కె రజాక్ కొమ్మినేని వెంకయ్య పిట్టల రా బాబు అడప బాబు గొడ్డు గర్ల రాంబాబు చల్ల నాగమణి తదితరు పాల్గొని వెంకయ్య గారి స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో నిరంతర ప్రశిక్షణా వర్గ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బోధన యొక్క ముఖ్య లక్ష్యం విద్యార్థులలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీయడం మరియు బోధన ఆనందంగా ఉండాలి అంటూ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు , శ్రీ సరస్వతీ శిశు మందిరాల ఆచార్యులను ఉద్దేశిస్తూ చెప్పారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా నడపబడుచున్న వరంగల్ ఖమ్మం జిల్లాలలో ఉన్న 15 పాఠశాలల్లో పని చేస్తున్న ఆచార్యుల రెండు రోజుల నిరంతర ప్రశిక్షణ వర్గ శ్రీ రామకృష్ణ విద్యాలయం లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . అనంతరం డాక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు ఆచార్యులను ఉద్దేశిస్తూ " చెప్పబోయే పాఠాన్ని ముందుగా చదివి అర్థం చేసుకొని విద్యార్థులకు బోధించాలి . అప్పుడే విద్యార్థులకు అర్థమవుతుంది బోధనలో విద్యార్థులను భాగస్వామ్యులను చేయాలి . మనం చెప్పిన విషయాన్ని 24 గంటల్లో పునఃశ్చరణ చేయాలి . విద్యార్థులకు అవగాహన అయిందో లేదో మూల్యాంకనం చేయాలి" అని అన్నారు . ఈ ప్రారంభ కార్యక్రమంలో వీరితోపాటు శ్రీ వేమవరపు



సుబ్బారావు , ఖమ్మం విభాగ్ కార్యదర్శి , విభాగ్ ప్రముఖ శైక్షణిక్ ప్రాముఖ్ శ్రీ చింత కింది కృష్ణమూర్తి , పాఠశాల కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ , పాఠశాల ప్రధానాచార్యా సంతోషా గౌతమ్ , 65 మంది ఆచార్యులు పాల్గొన్నారు . శ్రీ చింత కింది కృష్ణమూర్తి సంస్థాగత అవగాహన చేస్తూ దేశంలో 34000 పాఠశాలలు 25000 ఏకోపాధ్యాయ పాఠశాలలు శ్రీ విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థాన ద్వారా నడపబడుతున్నాయి .ఇందులో దేశభక్తి , సంస్కారాలు మన సంస్కృతి గురించిన అవగాహన విద్యార్థులకు నేర్పబడుతుంది అని అన్నారు.

# కూసుమంచి మండలంలో పర్యటించిన రామ్‌రెడ్డి శ్రీచరణ్ రెడ్డి

కూసుమంచి, కెరటం న్యూస్

కూసుమంచి మండలం , గంగ బండ తండా వడిత్య హరి మంగిత్య వారి కుమారుడు ఐదు రోజుల క్రితం రోడ్డు యాక్సిడెంట్ లో మరణించారు, వారి చిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, వారికి ఆర్థిక సాయంచేశారు, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు యరబోలు శ్రీను, బానోత్ రవి నాయక్ వడిత్య బాలాజీ ,దాసరి వెంకన్న, బానోత్ వినోద, బాసు నాయక్, మచ్చ నాయక్, బెల్లంకొండ కిరణ్, సుందర్,సైదా, వెంకట్రాం , రమేష్ నాయక్, హరినాథ్, రమేష్, వినోద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాయపాలెంలో తల్లిపాల వారోత్సవాలు

తిరుమలాయపాలెం,ఆగస్టు5 (కెరటం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 1వ తారీకు నుండి ఆగస్టు 7వ తారీఖు వరకు జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం తిరుమలాయ పాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు తల్లిపాల వారోత్సవంలో భాగంగా గ్రామంలోని గర్భిణీలకు బాలింతలకు ఇంటింటికి అంగనవాడి పుస్తకం సహాయంతో తల్లిపాలపై అవగాహన కల్పించడం జరిగింది తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం అని ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని తెలియజేశారు బిడ్డకు పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలలు దాటిన తర్వాత అదనపు ఆహారం ఇస్తూ బిడ్డకు రెండు సంవత్సరములు నిండే వరకు తల్లిపాలు ఇస్తూనే ఉండాలని తల్లులకు తెలియజేయాలని వివరించడం అయినది ఈ సమావేశానికి హెల్త్ డిపార్ట్మెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రామారావు హెడ్ నర్స్ దయామని, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వై ప్రభాకర్, పీహెచ్ఎన్ నిర్మల జ్యోతి హెచ్ వి ప్రేమలత, యం యల్ హెచ్ పి ఎస్ లు మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఎం బక్కమ్మ, కే ప్రసున మరియు మండలంలోని ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ గీత, స్వరూప, కస్తూరి మొదలగు వారు పాల్గొన్నారు.



# బీసీ కుల గణన చేయాలి

## ఆగస్టు 8న ఛలో ఢిల్లీ: పిండిప్రోలు రామమూర్తి



తిరుమలాయపాలెం, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా బీసీ జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించాలి కేంద్రం లో బీసీమంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీ బడ్జెట్ రెండు లక్షల కోట్లు ఇవ్వాలని పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు తో పాటు విద్య ఉద్యోగ ఉపాధి ఆర్థిక మరియు ప్రైవేటు రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి మేమంతా మా వాటా కోసం మా ఉద్యమం బీసీ ఉద్యోగుల ప్రమోషన్లు రిజర్వేషన్లు కల్పించాలని ఏ వర్గాలకు లేని క్రిమిలేరు బీసీ వర్గాలకే ఎందుకని బీసీ క్రిమిలేరు ఎత్తివేయాలనికేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం కోసం ఆగస్టు 8వ 9వ తేదీలలో చలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ ప్రదర్శన ధర్నా కార్యక్రమం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అన్న గారి నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్నామని ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ శ్రీ ఆర్ కృష్ణయ్య గారు పాల్గొంటారని అలాగే వివిధ రాజకీయ పార్టీ ఎంపీలు పాల్గొని మద్దతు తెలియజేస్తారని ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి వస్తారని పార్లమెంట్లో బిసి బిల్లు పెట్టి వార్డు మెంబర్ నుంచి ఎంపీ వరకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించి బీసీల అభివృద్ధికి పాటుపడాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జంగం వేణు ఉద్యోగుల సంఘం జిల్లాఉపాధ్యక్షులు చంద్రకాని రమణ యాదవ్ ఆఫీస్ ఇంచార్జి పోతగాని రమణ కుమార్ జిల్లా ప్రచార కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లగిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ

# ఇంచార్జీగా అమర్జాహాన్ బేగం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ఇన్చార్జిగా అమర్జాహాన్ బేగం నియమితులు ఆయన సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంచార్జ్ మాట్లాడుతూ. ...బూత్ స్థాయి నుండి ప్రతి మహిళను చైతన్య పరిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతి మహిళా కృషి చేయాలని తెలిపారు. బిజెపి ప్రభుత్వ హయాంలో మహిళల పై జరిగిన దాడులను వివక్షతను ప్రజలకు వివరించి కాంగ్రెస్ కాంగ్రెస్ గెలుపుకి దోహదపడాలని ప్రతి ఒక్కలని కోరారు. అలాగే ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి దొబ్బల సౌజన్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అదేవిధంగా ఖమ్మం జిల్లా మొత్తం కూడా ప్రతి గ్రామ గ్రామాన తిరిగి మహిళలను చైతన్యపరిచి రేపు రాబోవు ఎలక్షన్లో కాంగ్రెస్ విజయానికి ప్రతి మహిళా కాంగ్రెస్ కార్యకర్త పాటుపడాలని కోరారు గడపగడపకు మహిళా కాంగ్రెస్ అనే నినాదంతో గ్రామాల్లో మహిళలను చైతన్య పరిచే విధంగా ముందుకు సాగుతూ ఇప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరించబోతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఖమ్మం జిల్లా మహిళా కమిటీ సభ్యులు రజనీ పుష్ప మండల కమిటీ సభ్యురాలు వాసవి రేణుక ప్రభావతి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.







## ఉపాధ్యాయ, విద్యారంగ

# సమస్యలు పరిష్కరించాలి

■ జెడ్పీ చైర్మన్‌కు టీఎస్‌యుటీఎఫ్ వినతి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: ఉపాధ్యాయ, విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టియస్ యుటియఫ్ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ గార్కి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ వినతి పత్రంలో జిడిపి జిపియఫ్ 2022-23 స్లిప్పులు ఆన్లైన్ చేయాలని, పాఠశాలలో పూర్తిస్థా యిలో సర్వీస్ పర్సన్స్ నియమించాలని, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ అందించా లని, గురుకుల,కెజిబివి పాఠశాల విద్యార్థులకు అనారోగ్య సమస్యలు రాత్రి వేళల్లో వచ్చినప్పుడు జిల్లా కేంద్రానికి తీసుకోని వెళ్ళుటకు ఇబ్బంది కలుగుతుంది కావున బోనకల్ పిహెచ్ సి నుండి పూర్తిస్థాయి వైద్యం అందేలా కృషిచేయాలని, గోవిందాపురం ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న హింది పోస్టను భర్తీ చేయాలని కోరనైనది.రాష్ట స్థాయి సమస్యలు పరిష్కారానికి కృషి చేయగలరని కోరనైనది ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు సద్దాబాబు మండల అధ్యక్షులు బి ప్రీతం ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, పి.పుల్లారావు, పి.నరసింహారావు, రాఘవా చార్యులు, చంద్ర ప్రసాద్, టి.లక్ష్మి,పి.గోపాల్ రావు,చిన్నరంగారావు,జల్లా.కోటయ్య, జి.శ్రీనివాసు, వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చింతకాని, కెరటం న్యూస్

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు సిఫార్సు మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన యాదా నాగేశ్వర రావు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మం జూరైన రూ 24000/-చెక్కును శనివారం నాడు యాదవ్ నాగేశ్వరరావు ఇంటి వద్ద కు వెళ్లి జిల్లా రైతుబంధు సభ్యులు మాజీ సర్పంచ్ మంకెన రమే ష్ అందించరు. సీఎం కేసీఆర్ కు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిలార సూర్యప్రకాష్ రావు, ఎంపీటీసీ కొల్లి యామిని వెంక య్య, కిలారి కిరణ్, చేవుల వెంకట ప్రసాద్, నన్నక కోటయ్య, కనకపుడి వెంకటి, రాగం లింగ బాబు, దోమకొండ వెంకన్న, హుస్సేన్, యాద నరసింహారావు, ఆలస్యం రాములు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

■ అంగన్వాడీ సూపర్ వైజర్ షాకీరా బేగం

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని అంగన్వాడీ సూపర్ వైజర్ షాకీరా బేగం అన్నారు. మండలంలోని వెంకట గిరి పంచాయతీ పరిధిలోని కోట నారాయణపురం గ్రామంలో శనివారం చిన్నారులకు విద్యాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలింతలకు ముర్రిపాలపై అవగాహన కల్పించారు.గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. తల్లిపాల వల్ల బిడ్డ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మణెమ్మ,ఆశా వర్కర్ సైదమ్మ,అంగన్వాడీ ఆయా ఉమా, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

